విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 01 ఆగస్టు 2024 8 పేజీలు

గుట్టలు గుట్టలుగా పేరుకుపోతున్న ప్లాస్టిక్

- ప్లాస్టిక్ భూతంతో మూగ జీవాలకు నరకయాతన
- ప్లాస్టిక్ బ్యాగ్‌లు నిషేధించాలి - పేపర్ బ్యాగ్‌లనే వాడాలి

విశాలాంధ్ర-కొమరోలు : విశ్వవ్యాప్తంగా తయారవుతున్న ప్లాస్టిక్ ఉత్పత్తుల్లో సగానికి పైగా ఒకసారి వాడి పారేసేవే. దేశ దేశాల్లో నిమిషానికి 10 లక్షలకు పైగా ప్లాస్టిక్ సీసాలు అమ్ముడు - అవుతున్నాయి అంటే, ఎంత వేగంగా వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయో వేరే చెప్పాలా.. మరింత దిగ్భ్రాంతి పరిచే యదార్థం ఏమిటంటే మనుషులు ఇప్పుడు తనకు తెలియకుండానే సూక్ష్మ ప్లాస్టిక్‌ను తినేస్తున్నారు. తాగేస్తున్నారు. ప్లాస్టిక్ ముక్కల్ని మింగేస్తున్న జలచరాలని భుజించే వారి శరీరంలోకి అవి నేరుగా చేరిపోతున్నాయి. ఒక లీటరు నీటి సీసాలో సగటున 24 లక్షల సూక్ష్మ ప్లాస్టిక్ రేణువులు ఉంటాయని ఇటీవల పరిశోధన వెల్లడించింది. అలా మానవ శరీరంలోకి చేరిపోతున్నాయి. సూక్ష్మ ప్లాస్టిక్ మానవ వృషణాల్లోకి చేరి వీర్యకణాల సంఖ్య తగ్గుతున్నట్లు తగ్గుదలకు కారణం అవుతున్నట్లు అధ్యయనాలు ధృవీకరిస్తున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు శరీర కణజాలాన్ని డిఎస్సీను దెబ్బతీస్తాయని వాటివల్ల క్యాన్సర్ల ముప్పు పెచ్చరిల్లుతుందని ఇప్పటికే నిపుణులు హెచ్చరిస్తున్నారు. మానవ రక్తనాళాలను గుండెను సైతం' 'సూక్ష్మ ప్లాస్టిక్ చావు దెబ్బతీస్తోంది. పర్యవసానాలు గురించి పట్టించుకోకుండా ఎందరో బహిరంగ ప్రదేశాల్లో పారేస్తున్న ప్లాస్టిక్ సంచులు అసంఖ్యాక మూగ జీవాల్ని నరకయాతనల పాలు చేస్తున్నాయి. చనిపోతున్న ఆవులు, గేదెల పొట్టల్లో 30, 40 కిలోల దాకా ప్లాస్టిక్ వ్యర్థాలు బయటపడుతున్నాయి. ఒక్క 2024 సంవత్సరంలోనే విశ్వవ్యాప్తంగా 32 కోట్ల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు పోగుబడతాయని ఎర్త్ యాక్షన్ సంస్థ మదింపు చేసింది. ప్లాస్టిక్ కాలుష్యంలో 60 శాతానికి పుణ్యం కొట్టుకుంటున్న 12 దేశాల్లో భారత్ కూడా ఒకటి. జీవావరణానికి మరణ శాసనం లిఖిస్తున్న ప్లాస్టిక్ భూతాన్ని నియంత్రించాల్సిన నైతిక బాధ్యతను ఇండియాతో పాటు తక్కిన దేశాలు సమర్థంగా నిర్వహించాలి. మానవాళి నిత్యజీవితంలో ప్లాస్టిక్ ఎప్పుడు విడదీయలేని అంతర్భాగం. అంతకుమించి వదిలించుకోలేకపోతున్న ప్రజల శత్రువు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టడం ఎలాగన్న అంశంపై ఇటీవలి 175 దేశాల మిగతా 2 లో ...

కౌన్సిలర్లు డుమ్మా..

మున్సిపల్ కౌన్సిల్‌లో బహిర్గతమైన విభేదాలు

విశాలాంధ్ర-మార్కాపురం : మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ అధ్యక్షతన జరగవలసిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి స్వపక్షం నుండే ఎదురు దెబ్బ తగిలింది. మున్సిపల్ కౌన్సిల్లో మొత్తం 35 మంది సభ్యులకు గాను 30 మంది వైసిపి పార్టీకి చెందిన వారు కాగా, కేవలం ఐదుగురు మాత్రమే టిడిపికి చెందిన వారున్నారు. మంగళవారం సాయంత్రం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశానికి చైర్మన్ బాలమురళి కృష్ణ తో పాటు తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ మొగల్ సిరాజ్ బేగ్ హాజరు కాగా మున్సిపాలిటీలో ప్రతిపక్ష పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ నుండి కౌన్సిలర్ నాలి కొండయ్య ఒక్కరు మాత్రమే హాజరయ్యారు. దీంతో కనీస కోరం కూడా లేకపోవడంతో కౌన్సిల్ సమావేశం అర్ధాంతరంగా వాయిదా పడింది. ఇటీవల గత కొన్ని మాసాలుగా మునిసిపల్ చైర్మన్ వ్యవహార శైలిపై సపక్షంలోనే ఎక్కువ శాతం కౌన్సిలర్లు బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ సీట్ ను ఏదో ఒక విధంగా దక్కించుకోవాలని అదే పార్టీకి చెందిన సీనియర్ కౌన్సిలర్ డాక్టర్ సిహెచ్ కనకదుర్గ దృష్టి పెట్టారు. అందుకు అనుగుణంగా ఆమె సహచర మున్సిపల్ కౌన్సిలర్లతోను వైసిపి ముఖ్య నాయకులతో చర్చలు జరుపుతున్నారు. అయితే ఈ చర్చలు ఎంతవరకు ఫలప్రదం అవుతాయో చూడాలి. మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి వైసీపీ కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో ఈ అంశంపై పట్టణములో ప్రజల్లో పెద్ద చర్చ జరుగుతుంది.

పులిగడ్డ కోటేశ్వరరావు మృతి

కుటుంబ సభ్యులకు ముప్పాళ్ళ, సింగరకొండ ఫోన్లో పరామర్శ

విశాలాంధ్ర - నిజాంపట్నం : సీపీఐ రేపల్లె ఏరియా కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీటీసీ కామ్రేడ్ పులిగడ్డ కోటేశ్వరరావు (80) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. నిజాంపట్నం మండలంలోని కూచినపూడి గ్రామంలో ఆయన భౌతికాయాన్ని బుధవారం సీపీఐ బాపట్ల జిల్లా సీనియర్ నాయకులు జల్దీ భాగ్య శ్రీధర్ సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ పులిగడ్డ కోటేశ్వరరావు మృతి సీపీఐ పార్టీకి తీరని లోటు అని చెప్పారు. పార్టీకి అయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. కార్మికులు, రైతులు, ప్రజల పక్షాన అయన అనేక పోరాటాలు చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి ఎంతో చేశారని చెప్పారు. గతంలో కూచినపూడి ప్రాంతంలో అర్హులైన నిరుపేదలకు నివేశన ఇళ్ళ స్థలాల పంపిణీలో అయన కీలక పాత్ర పోషించి నిరుపేదలకు నివేశన ఇళ్ళ స్థలాలు వచ్చే విధంగా చేశారన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ సీనియర్ నాయకులు బొర్రా నాగమల్లేశ్వరరావు, సీపీఐ రేపల్లె ఏరియా కార్యదర్శి బాలాజీ, నాగాంజనేయులు మిగతా 2 లో ...

అభివృద్ధికి నివేదిక ఇవ్వండి

బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లా అభివృద్ధి భవిష్యత్తు దర్శినిపై సంక్షిప్త నివేదిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. బాపట్ల జిల్లా అభివృద్ధిపై అన్ని శాఖల జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమావేశం నిర్వహించారు. బాపట్ల అభివృద్ధికి ముఖ్యమైన ఆక్వా పార్క్, నిజాంపట్నం పోర్టు విస్తరణ, వాడరేవు విస్తరణ, చేనేత పార్క్, బీచ్‌ల అభివృద్ధి, వైద్య కళాశాల నిర్మాణాలపై నివేదిక సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. సూపర్ సిక్స్ విధానం కింద ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టనుందన్నారు. చీరాలలో జిల్లాస్థాయి వైద్యశాల ఏర్పాటుపై ప్రతిపాదనలు పంపాలన్నారు. బాపట్లలో అభివృద్ధి చేయాల్సిన అంశాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. అద్దంకిలో ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుపై ప్రణాళిక రూపొందించాలన్నారు. శిథిలావస్థకు చేరిన పశువైద్యశాలల భవనాలు అత్యవసరంగా నిర్మించే అంశాలపై నివేదిక ఇవ్వాలన్నారు. బాపట్ల జిల్లాలోని ప్రధాన రహదారులను కలుపుతూ 80 కిలో మీటర్ల మేర ఆర్.అండ్.బి.రహదారి నిర్మాణానికి రూ.83 కోట్లు మంజూరుపై నివేదిక ఇవ్వాలన్నారు. బాపట్ల పట్టణంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రెండో సమ్మర్ స్టోరేజ్ అవసరతపై నివేదిక పంపాలన్నారు. ప్రభుత్వం నుంచి అధికారికంగా అనుమతి కొరకు అంచనాలను ప్రభుత్వానికి పంపాలన్నారు. నూతనజిల్లాగా ఏర్పడిన బాపట్లకు జిల్లా అధికారులు,సిబ్బంది, నిధుల కొరత అధికంగా వుందన్నారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు అవసరతను ప్రభుత్వానికి వివేదించాలన్నారు. పంట కాల్వల పూడికతీత పనులు నీరు విడుదలైనప్పుడుగాకుండా వేసవిలోనే చేపట్టేలా స్పష్టమైన నివేదిక ఇవ్వాలని ఆయన తెలిపారు. బాపట్లలోని నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణలు ఇచ్చి ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. నిరుద్యోగ యువతను గుర్తించే అంశాలపై ప్రణాళిక రూపొందించాలన్నారు. తల్లికి వందనం కార్యక్రమం ద్వారా లబ్దిపొందే విద్యార్థుల సంఖ్య, నిధుల అవసరతపై ప్రాథమికంగా వివరాలు సేకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు,జిల్లా రెవిన్యూ అధికారి సి. హెచ్.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య బాధాకరం

- మంత్రి శ్రీ బాల వీరాంజనేయ స్వామి
- ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి విచారణకు ఆదేశం

విశాలాంధ్ర-ఒంగోలు : శ్రీకాకుళం జిల్లా నందిగాం అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై శ్రీకాకుళం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకుని, ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని మంత్రి ఆదేశించారు. మంత్రి మాట్లాడుతూ విద్యార్థిని ఆత్మహత్య ఘటన విచారకరమని, తన మనసును తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలి తప్ప విద్యార్థులు మనోధైర్యాన్ని కోల్పోవద్దని, క్షణికావేశంలో ప్రాణాలు తీసుకుని బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అన్నారు. ఈ సంధర్భంగా విద్యార్థిని కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాడ సానుభూతి తెలిపారు.

రొయ్యల సాగును సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు : కొత్త పట్నం మండలం గమళ్ళపాలెంలో గల రవి హేచరీను, ఈతముక్కల గ్రామంలో రొయ్యల సాగును, సింగరాయకొండలో గల దేవి సీ ఫుడ్స్‌ను బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సందర్శించి రొయ్యపిల్లల ఉత్పత్తి ప్రక్రియను, రొయ్యల సాగును, రొయ్యల ఎగుమతుల్లో భాగంగా చేపట్టనున్న ప్రాసెసింగ్ ప్రక్రియను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా మత్స్య శాఖ అధికారులతో కలిసి కొత్తపట్నం మండలం గమళ్ళపాలెంలోని రవి హేచరీ ను సందర్శించి రొయ్య పిల్లల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించడంతో పాటు సీ వాటర్ రిజర్వాయర్ యూనిట్‌ను, ఫీడ్ యూనిట్ ను, షవర్ యూనిట్, స్టోర్ రూమ్ తదితర విభాగాలను చూడటం జరిగింది. ఈ సందర్భంగా రవి హేచరీ నిర్వాహకులు సుబ్బారెడ్డి రొయ్య పిల్లల ఉత్పత్తి ప్రక్రియలో భాగంగా వివిధ యూనిట్ల పనితీరు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఈతముక్కల గ్రామ పరిధిలో చేపడుతున్న ఆక్వా కల్చర్‌ను పరిశీలించారు. ఆక్వా రైతు కుల్లూరు సుబ్బారావుతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఎన్ని ఎకరాలు రొయ్యల సాగు చేస్తున్నారు, ఎకరాకు ఎంత ఖర్చు అవుతుంది, రొయ్య పిల్లలను ఎక్కడనుండి కొనుగోలు చేస్తారు తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, సింగరాయకొండలో గల దేవి సీ ఫుడ్స్ యూనిట్‌ను సందర్శించి, రొయ్యల ఎగుమతుల్లో భాగంగా చేపట్టనున్న ప్రాసెసింగ్ ప్రక్రియను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట మత్స్య శాఖ జెడి చంద్రశేఖర్ రెడ్డి, మత్స్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్‌జైలును తనిఖీ చేసిన అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరులోని సబ్ జైలును గిద్దలూరు అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ బి.మేరీ సారా దానమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ జైల్లో ఉన్న ఖైదీలకు అందుతున్న సౌకర్యాలు, ఆహారము, మెడికల్ వసతులు, మంచినీరు తదితర విషయాల గురించి ప్రశ్నించారు. వారిపై ఉన్న కేసుల వివరములను అడిగి తెలుసుకున్నారు. దోమల నివారణకు చర్యలు చేపట్టవలసిందిగా ఆదేశించారు. సెషన్స్ కేసుల్లో ఉన్న విచారణ ముద్దాయిలను బెయిల్ కుఅర్జీలు పెట్టుకోవలసినదిగా సలహా ఇచ్చారు. తరువాత జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ క్షణికావేశంలో చేసే తప్పిదాలే నేరాలకు దారితీస్తాయని, కావున ఏమైనా సమస్య ఉంటే ప్రశాంతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని, అంతేగాని ఉద్రేకం లో ఆలోచన లేకుండా నిర్ణయాలు తీసుకోకూడదని హితవు పలికారు. వారు చేసిన తప్పులకు వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆందోళన చెందుతారని, కనుక మీరు ప్రవర్తనను మార్చు కోవాలని హితబోధ చేశారు. సబ్ జైల్ వార్డెన్ పి.రవీంద్రనాథ్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కె. రవి ప్రకాష్ బాబు, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

సలగల రాజశేఖర్ బాబు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు పేర్కొన్నారు. కొత్త లబ్ధిదారులకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం కేటాయించాలని నిర్ణయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొత్త లబ్ధిదారులకు గ్రామాల పరిధిలో అర్హులైన పేదలకు మూడు సెంట్లు, పట్టణాల్లో పేదలకు 2 సెంట్ల ఇంటి స్థలాన్ని ఇవ్వాలని స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ మనేది తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశంగా ఉంటుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారన్నారు.రాబోయే 100 రోజుల్లో 1.25 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. వచ్చే ఏడాది కాలంలో 8.25 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్ట నున్నట్లు వెల్లడించారు. ఇళ్లు పూర్తయినా బిల్లు చెల్లించ లేదని ఇలాంటి బాధిత లబ్ధిదారులకు వేంటనే చెల్లింపులు జరపాలని చంద్రబాబు ఆదేశం చారన్నారు. నిరుద్యోగులకు ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన రోజే తన తొలి సంతకాన్ని మెగా డీఎస్సీపై చేయడం,తదనంతరం మంత్రి మండలిలో ఆమోదించ చేయడం మా ప్రభుత్వ చిత్తశుద్ధికి తార్కాణం అన్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసే ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదం తెలపడం శుభపరిణామం అన్నారు.

ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం పట్టణంలో జిల్లా ఫుడ్ఇన్స్‌పెక్టర్ నరసింహులు తన సిబ్బందితో రెండు దుకాణాలను తనిఖీ చేశారు. మెయిన్ బజారులో ఒక ఫ్యాన్సీస్టోర్కు వెళ్లి లైసెన్సు అడుగగా లేదని చెప్పడంతో నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. మరో ఫ్యాన్సీ షాపుకు వెళ్లి మూడు శాంపిల్స్ తీసినట్లు తెలిపారు. కాగా నెహ్రూబజారులోని ఒక మెస్సె వచ్చిన ఆరోపణలపై కూడా ఆయన విచారణ జరిపారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ షాపులకు లైసెన్సులు లేకపోయినా, అధిక ధరలకు విక్రయించినా, కాలపరిమితి ముగిసిన వస్తువులు అమ్మినా, తమ దృష్టికి తీసుకొస్తే విచారణ జరిపి కేసులు నమోదుచేస్తామని ఆయన చెప్పారు.

పెన్షన్ల పంపిణీకి సర్వం సిద్ధం

విశాలాంధ్ర-పీసీపల్లి : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పీసీపల్లి ఎంపీడీవో వెంకటసుబ్బారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఉదయం ఆరు గంటల నుండి పెన్షన్ పొందే లబ్దిదారుల ఇంటింటికి సచివాలయం సిబ్బంది వెళ్లి పెన్షన్‌ను అందజేస్తారన్నారు. ఒకటి రెండవ తారీకులలో మాత్రమే పెన్షన్ల పంపిణీ జరుగు తుందని పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలియజేశారు.

గిరిజన విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

విశాలాంధ్ర-సింగరాయకొండ : రోటరీ క్లబ్ సింగరాయకొండ-కందుకూరు రోడ్డులోని కీర్తి మెడికల్ యజమాని డాక్టర్ కళ్యాణ్ ఆర్థిక సహకారంతో సింగరాయకొండ రోటరీ క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో ఊళ్లపాలెం పంచాయతీ పరిధిలో చలివేంద్రం దిబ్బ గిరిజన కాలనీ అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు అవసరమైన ప్లేట్లు, గ్లాసులు, ఇనుప అలమరను ఉచితంగా అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రోటరీ క్లబ్ సింగరాయకొండ అధ్యక్షులు మాలె రంగారెడ్డి మాట్లాడుతూ మానవ జీవితంలో బాల్యం ఎంతో విలువైందని, చిన్నారులకు చిన్నతనం నుండే ఉన్నత విలువలతో కూడిన అలవాట్లను పెంపొందింప చేయుటకు కృషి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పనలో భాగంగా తమ వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కోశాధికారి నాగ సూర్య వెంకట సుబ్బారావు, కార్యదర్శి పంతగాని వెంకటేశ్వర్లు సభ్యులు డాక్టర్ కళ్యాణ్, అంగన్వాడీ సూపర్వైజర్ రిజ్వానా మరియు తమ సిబ్బంది పాల్గొన్నారు.

డీఎల్‌పీఓగా భాగ్యవతి

విశాలాంధ్ర-మార్కాపురం : డివిజనల్ పంచాయతీ అధికారినిగా వై భాగ్యవతి సోమవారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్జీవో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వడ్లమాని శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా ఆమెను కలిసి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. భాగ్యవతి మాట్లాడుతూ మార్కాపురం డివిజన్లో గ్రామ పంచాయతీల ద్వారా గ్రామ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు.

పులిగడ్డ కోటేశ్వరరావు మృతి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా కౌన్సిల్ మెంబర్ నంబూరి సత్యం, జయమ్మ తదితరులున్నారు.

- ఫోన్లో ముప్పాళ్ళ, సింగరకొండ, బాలాజీ పరామర్శ

సీపీఐ పార్టీ రేపల్లె ఏరియా కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీటీసీ కామ్రేడ్ పులిగడ్డ కోటేశ్వరరావు మృతి పట్ల సీపీఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ విచారం వ్యక్తం చేశారు.కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఫోన్లో వారు పరామర్శించి సంతాపం తెలిపారు.

గుట్టలు గుట్టలుగా పేరుకుపోతున్న ప్లాస్టిక్

(మొదటిపేజీ తరువాయి)

కేవలం సదస్సు చెప్పుకోదగ్గ పురోగతి సాధించలేకపోయింది. ఏకగ్రీవ తీర్మానాలు కుదిరి ఉమ్మడి కార్యాచరణ పెట్టాలకు ఎక్కేదాకా తీరిగ్గా నిరీక్షించగల -వెసులుబాటు అవకాశం ప్రపంచ దేశాలకు లేదిప్పుడు. పాలిథిన్ ఉత్పత్తులు క్షీణించి రూపుమాసి పోవడానికి వెయ్యేళ్ళ కాలం పడుతుంది. ఆలోగా వాటిల్లే దుష్పరిణామాలు లెక్కలేనన్ని ప్లాస్టిక్ వ్యర్థాలు వాన నీటిని భూమిలోకి ఇంక కుండా అడ్డుకొని జలాశయాలను కలుషితం చేసి వరదలు పోటెత్తడానికి కారణం అవుతున్నాయి. అటువంటి వ్యర్థాల్ని వదిలించుకోవడం, రాబడి 'అవకాశాన్ని సృష్టించుకోవడం ఎలాగో ఉత్తరాఖండ్ జోషిమార్ మున్సిపాలిటీ సోదాహరణంగా చాటుతోంది. యాత్రికులు వాడే' పారేసిన ఖాళీ బాటిల్లను సేకరించి అక్కడ సిబ్బంది. సుమారు మూడు టన్నులకు పైగా

ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా కోటి 20 లక్షలు ఆదాయం కళ్ల చూడడం స్ఫూర్తివంతమైన ఉదాహరణ. ప్లానిక్ వ్యర్థాలను ఉపయోగించి చెన్నై, నోయిడా, కొచ్చి, ముంబై, కోల్కతా వంటిచోట్ల రహదారులు నిర్మిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి డీజిల్ తయారీ యత్నాలు వెలుగు చూస్తున్నాయి. ఇటలీ, యూకే, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ ప్రభుత్వ దేశాలు వ్యర్థాలతో లబ్ధి చేకూరే మార్గాన్వేషణలో చురుగ్గా ముందడుగు వేస్తున్నాయి. ప్లాస్టిక్, వ్యర్థాలు గుట్టలుగా పోగుబడి అనర్థాలు దాపురించకుండా నివారించే కృషిలో రాష్ట్రాలు మధ్య పోటీని పెంపొందించే జాతీయస్థాయి కార్యాచరణకు కేంద్రం పూనిక వహించాలి. ప్రాణాంతక ప్లాస్టిక్ ఉత్పత్తి వినియోగాల నియంత్రణకు సంబంధించి విధి విధానాలన్నింటిని ప్రభుత్వం చురుగా ప్రక్షాళించాలి.. రేపటి తరంలో బాధ్యతాయుత వర్తన మొగ్గ తొడిగేలా ప్రాథమిక స్థాయి నుంచి పాఠ్యప్రణాళికలని సంస్కరించాలి. కాబట్టి ప్లాస్టిక్ ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొడదాం. భూతాపాన్ని కాపాడుకుందాం.. భవిష్యత్తు జనరేషన్ ను ప్లాస్టిక్ ముప్పు నుంచి కాపాడుకుందాం. ప్రతి రోజు ప్లాస్టిక్ వాడకంతో కాన్సర్ బారిన పడటమే కాక అనేక ప్రమాదాల కొని మరి తెచ్చుకుని అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనీ. ఇక నైనా జిల్లా లో ప్లాస్టిక్ బ్యాగ్‌లు నిషేధం చేయాలనీ పలువురు ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు తొలి ప్రయత్నంగా ప్లాస్టిక్ ప్లాస్టిక్ పెన్నుల వాడకాన్ని నిలిపివేసి పేపర్‌తో తయారు చేయబడిన పెన్నులను, బ్యాగులను వాడుకుందాం అంటూ ప్రజా సంఘ నాయకులు కోరుతున్నారు.

అన్నపురెడ్డి వెంకటరామిరెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని గన్నవరం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ అన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి బుధవారం పదవీ విరమణ పొందారు. వీరు గతంలో విజ్ఞాన్ రెసిడెన్షియల్ స్కూల్ ని ప్రారంభించి ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు చక్కని బోధన అందించడంతో ఆయన పూర్వ విద్యార్థులైన జాల్లపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి నరాల శ్రీనివాస్ రెడ్డి రెడ్డెం తిరుపతిరెడ్డి ఈశ్వర్ రెడ్డి గుంటక రవీందర్ రెడ్డి కొత్తపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ఆయనకి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి మాట్లాడుతూ మా గురువు వెంకట్రామిరెడ్డి విద్యా బోధనతో మాకు గురువుగా కాక స్నేహితునిలాగ ఉంటూ మాకు మార్గదర్శకంగా నిలిచారని నేడు అనేకమంది విద్యార్థిని విద్యార్థులు ఎన్నో ఉన్నత శిఖరాలు చేరగలిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ1 దాసు ప్రసాద్, ఎంఈఓ 2 రామిరెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని రావులకొల్లు గ్రామంలో బుధవారం నాడు పశుగర్భ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల మిషన్ సౌజన్యంతో ఈ శిబిరం నిర్వహించబడినది. ఈ శిబిరంలో గేదలలో గర్భకోస వ్యాధులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. దూడలకు నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు. సహాయ సంచాలకులు డాక్టర్ రవికుమార్ పశు వైద్యాధికారులు డివి కోటేశ్వరరావు డాక్టర్ శివరామకృష్ణ డాక్టర్ ఆ షా మరియు పశుసంవర్ధన సహాయకులు రైతులు పాల్గొన్నారు.

మొక్కలను పెంచండి - పర్యావరణాన్ని కాపాడండి

ప్రకాశం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని బోధనపాడు స్కూలులో తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా మాజీ లీగల్ సెల్ అధ్యక్షులు పరిటాల సురేష్ బుధవారం మొక్కల పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్మాస్టర్ పాపారావు మాట్లాడుతూ చెట్లు ప్రగతికి మెట్లు చెట్లను నాటి పెంచడం వల్ల కాలుష్య నివారణ అరికట్టవచ్చని ఈ సందర్భంగా అన్నారు వర్షాలు సక్రంగా పడాలంటే చెట్లు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ షీలా మేడం సత్యవతి వసంత రెడ్డి పాల్గొన్నారు.

11మందికి కు.ని ఆపరేషన్లు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం 11 మంది మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించినట్లు వైద్యాధికారి ఎస్పీ బాలయ్య ఒక ప్రకటనలు తెలిపారు. కొనకనమిట్ల, మండలం తోపాటు పొదిలి, కనిగిరి, మర్రిపూడి మండలాల నుంచి వచ్చిన మహిళలకు, కుటుంబాన్నియంత్రణ ఆపరేషన్లు చేశామన్నారు. ప్రభుత్వము వారికి అందజేస్తున్న పారితోషకం, త్వరలో వారు బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేఖ, స్టాఫ్ నర్సులు వల్లి పద్మ, వెంకటేశ్వర్లు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాలల అక్రమ రవాణా నిర్మూలనకు ప్రభుత్వం సమిష్టి కృషి చేయాలి

ఎస్పీ ఏఆర్ దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు : మహిళలు, బాలల అక్రమ రవాణా నిర్మూలించుటకు ప్రభుత్వము స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో సమిష్టి కృషి చేసినట్లయితే మహిళలు, బాలలు అక్రమ రవాణా బారిన పడకుండా ఉంటారని ప్రకాశం జిల్లా ఎస్పి ఏ ఆర్ దామోదర్ పేర్కొన్నారు. బుధవారం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, విముక్తి, ఆంధ్రప్రదేశ్ సిఐడి, ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల రక్షణ కమిషన్ వారి సౌజన్యంతో బాలలు, మహిళలు, అక్రమ రవాణాకి గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగించే విధంగా రూపొందించిన గోడ పత్రికను ఎస్పీ తన కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగినది. ఎస్పీ మాట్లాడుతూ మహిళలు,బాలలు అక్రమ రవాణా దారులు యొక్క మోసాలకి గురికాకుండా మహిళలు, బాలలను చట్టాలపై అవగాహన కలిగిస్తూ చైతన్య పరచవలసిన బాధ్యత మనపై ఉందని అమాయకమైన, నిరుపేద, నిరక్షరాసులైన గ్రామీణ ప్రాంతంలోని మహిళలను, బాలలను కొంతమంది అక్రమ రవాణా దారులు వారి యొక్కఅమాయకత్వాన్ని, నిరుపేద తనాని అనువుగా చేసుకుని వాడికి లేనిపోని మాయ మాటలు చెప్పి వారిలో ఆశ్యాశలు కలిగించి వారిని నమ్మించి వివిధ రాష్ట్రాలకు వివిధ ప్రాంతాలకు వ్యభిచార గృహాలు తరలిస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండే విధంగా ప్రజలను చైతన్య పరిచే విధంగా ప్రతి గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయంలో ఇటువంటి గోడపత్రికలు ఏర్పాటు చేయటం చాలా అవసరమని పాఠశాలలో, మహిళా సంఘాల్లో మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై, బాల్య వివాహాలపై కలుగు నష్టాలపై, సైబర్ నేరాలపై, బాలలు మహిళకు ఉన్న చట్టాలపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలని అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలపైగా హెల్ప్ స్వచ్ఛంద సంస్థ మానవ అక్రమ రవాణా నిర్మూలన కొరకు బాలల హక్కుల పరిరక్షణ కొరకు బాల్యవివాహాల నిర్మూలన కొరకు హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల కొరకు అక్రమ రవాణా గురైన బాధిత మహిళ పునరావాసం కొరకు జిల్లాలో రాష్ట్రంలో చేస్తున్న కార్యక్రమాలను హెల్ప్ టి ఐ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఏం మురళి కృష్ణ ఎస్పీకి వివరించి హెల్ప్ స్వచ్ఛంద సంస్థ రెండు దశాబ్దాలపైగా బాలల హక్కులు చట్టాలు మరియు మానవ అక్రమ రవాణా నిర్మూలన చట్టాలపై ముద్రించిన పుస్తకాలను ఎస్పీ అందజేయడం జరిగినది. బుధవారం ఆవిష్కరించిన గోడ పత్రికను జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లో, ప్రభుత్వ కార్యాలయంలో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని ఎస్పీ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బివి సాగర్ ఎం మురళీకృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అడిషనల్ ఎస్పీ నాగేశ్వరావు (అడ్మిన్) ప్రకాశం జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీధర్ (క్రైమ్స్) జిల్లా జైల్ సూపరిండెంట్ పి వరుణ రెడ్డి ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వృద్ధురాలు అంత్యక్రియలకు సూర్య శ్రీ ట్రస్ట్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు బాలాజీ నగర్‌లో నివసిస్తున్న పొట్లూరి చెంచమ్మ వయసు 80 సంవత్సరాలు. గత ఐదు సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతుంది. అంతేగాక ఆమె తలలో గడ్డ ఏర్పడటం వలన రిమ్స్ హాస్పిటల్‌కి వెళ్లి గత ఆరు రోజుల నుంచి ఐసీయూలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మరణించింది. ఆమె అంత్య క్రియలకు ఆర్థిక సాయం కొరకు జనసేవ శ్రీనివాసరావు ద్వారా సూర్య శ్రీ ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాషను సంప్రదించగా దాతలు చింతం నరేందర్, సామిల్ బొంతల సహకారంతో 12,200 రూపాయలు ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సేవకులు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ పొట్లూరి చెంచమ్మ కుమారులు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. ఆమె అంత్యక్రియలకు ఆర్థిక స్తోమత లేక సర్దార్‌ని సంప్రదించగా మానవత్వంతో అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించారు. ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాష మాట్లాడుతూ పక్షవాతంతో ఇబ్బంది పడుతున్న వారి కుమారులకు ప్రభుత్వం నుంచి వికలాంగుల పెన్షన్ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని తెలిపారు. వారి కుటుంబానికి మా ట్రస్టు అండగా ఉంటుందని తెలిపారు.

డెంగీపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా వేములకోట గ్రామమునందు డెంగ్యూ అవగాహన ర్యాలీ మరియు సదస్సును మలేరియా సబ్ యూనిట్ ఆఫీసరు నాగేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించడం జరిగింది. సబ్ యూనిట్ ఆఫీసరు నాగేంద్రరెడ్డి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి లక్షణాలు మరియు డెంగ్యూ నివారణ కు తీసుకోవలసిన జాగ్రతలు గురించి వివరించారు. దోమతెరలు వాడాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి, దోమలు కుట్టకుండా పొడుగు చేతుల చొక్కాలు తొడుక్కోవాలని తెలియజేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ కుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి నీటి గుంటలు లేకుండా చూసుకోవాలని అన్నారు. డెంగ్యూ జ్వరానికి సరియైన పద్ధతిలో తొందరగా చికిత్స తీసుకోవడం ద్వారా మరణాలను నివారించు కోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వర్ణలత, ప్రత్యూష మరియు వెల్ఫేర్ అసిస్టెంట్ రమణారెడ్డి, మహిళాపోలీస్ నవిత, సౌజన్య, అంగన్వాడి టీచర్లు జయలక్ష్మి, రాములు, సరిత, సరళ, ఆషా వర్కర్లు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పామూరు : గురువారం ఉదయం 6 గంటల నుండి అన్ని రకాల పెన్షన్లు పంపిణీ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారని మండల టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు అన్నారు. మండలంలో 8191 మంది పెన్షన్ దారులకు ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుంది. టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు నాయకులు లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాసులు కోరారు.

ఎమ్మెల్యే 'బీఎన్'ను కలిసిన రవి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్‌ను ఒంగోలులోని తన నివాసం నందు బుధవారం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్ రవి కుమార్ మర్యాదపూర్వకముగా కలిసి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

వధూవరులకు ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఆశీర్వాదం

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని పుచ్చకాయలపల్లి గ్రామానికి చెందిన జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ పండి గురవయ్య సోదరుల వివాహ మహోత్సవంలో యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట స్థానిక సర్పంచి వజ్రాల రామ రామలక్ష్మమ్మ, ఎర్రగొండపాలెం జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, వైపాలెం వైసీపీ మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, సర్పంచులు గుద్దేపోగు రమేష్, అంగిరేకుల ఆదినారాయణ,బెజవాడ ఆదాం,తోకల ఆవులయ్య,వెన్న శివకృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి,ఏరువా సేనా రెడ్డి,మారంరెడ్డి రామస్వామి రెడ్డి, వజ్రాల ఆదిరెడ్డి,గొట్టం వేణుగోపాల్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ మారంరెడ్డి శివారెడ్డి తదితరులు ఉన్నారు.

విజయవాడ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పాములపాటి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు కనిగిరి ప్రాంతానికి చెందిన పెద్దరెడ్డి పల్లి గ్రామమునకు చెందిన కరణం మనవడు అయిన రాజశేఖర్ బాబును కలిసిన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ బుధవారం కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా శాలువాతో సన్మానించి, నారాయణస్వామి చిత్రపటాన్ని బహుకరించారు. రాబోవు కార్తీకమాసంలో శ్రీ నారాయణ స్వామి గుడికి, భైరవకోనలోని అమ్మవారిని దర్శించుకుంటానని తప్పక కనిగిరి ప్రాంతానికి వస్తానని తెలియజేశారని ఆయన అన్నారు.

రిలయన్స్ మార్ట్‌ను ప్రారంభించిన 'పిడతల'

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని భూపాల్ రెడ్డి పెట్రోల్ బంక్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన రిలయన్స్ మార్ట్‌ను నియోజకవర్గ వైసిపి నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆయన మాతృమూర్తి భాగ్య లక్ష్మమ్మ బుధవారం ప్రారంభించారు. రిలయన్స్ మార్ట్‌ను ప్రారంభించేందుకు వచ్చిన పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డికి, భాగ్యలక్ష్మమ్మకు రిలయన్స్ మార్ట్ నిర్వాహకులు ఘన స్వాగతం పలుకుతూ ఆయన సన్మానించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి రిలయన్స్ మార్ట్‌ను ప్రవీణ్ కుమార్ రెడ్డి,భాగ్యలక్ష్మమ్మ ప్రారంభించారు.

'మేమున్నాం సేవా సమితి' ఆధ్వర్యంలో రక్తదానం

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరుకు చెందిన సంద్యాల పూర్ణరెడ్డి బుధవారం (ఓ నెగిటివ్) మరియు గిరి ప్రసాద్ (బి పాజిటివ్) రక్తదానం చేయడం జరిగింది. సంద్యాల పట్టణానికి చెందిన తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి అత్యవసరంగా ఓ నెగిటివ్ రక్తదానం చేసి చిన్నారిని కాపాడిన పూర్ణరెడ్డి. మరో ప్రైవేట్ హాస్పిటల్‌లో అత్యవసర పరిస్థితిలో ఆపరేషన్ కొరకు ఓ మహిళకు బి పాజిటివ్ రక్తదానం చేసిన గిరి ప్రసాద్ ఇప్పటివరకు 21సార్లు రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో మేమున్నాం సేవాసమితి అధ్యక్షులు చల్లా అశోక్ రెడ్డి సంద్యాల బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు ప్రవీణ్, అచ్చు మొదలగు వారు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పెద్ద ఉల్లగల్లు గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవాలయ 17వ వార్షికోత్సవం జరిగిన సందర్భంగా బుధవారం 16 రోజుల పండుగ ఘనంగా నిర్వహించారు. దేవస్థానం 16వ రోజుల పండుగ పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేపట్టారు. లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి 16 రోజుల పండుగను పూజారి పరాశరంనరసింహామూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత స్వామివారికి సుప్రభాత సేవ, బిందతీర్థం, అవపాసన, అభిషేకాలు వంటి పూజ కార్యక్రమాలు శాస్త్రోత్తంగా సాగాయి. స్వామి వారి మూలవిరాట్, ఉత్సవమూర్తులను వివిధ పూలతో సుందరంగా అలంకరించారు. స్వామివారికి గ్రామస్తులు పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

పెన్షన్ దారులకు పెద్దన్నగా చంద్రబాబు

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్రంలో పెన్షన్ దారులకు పెద్దన్నగా ముఖ్యమంత్రి చంద్రబాబు అయ్యారని దర్శి టిడిపి ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీలో పార్టీ నాయకులు అందరూ భాగస్వామ్యం కావాలని ఉదయం నుంచే పెన్షన్లు పంపిణీ చేయాలని పిలుపు నిచ్చారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దన్నగా ప్రతి నెల 1వ తేదీన ఇంటి వద్దకు పింఛన్లు అందించేందుకు శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రభుత్వ అధికారులు, పార్టీల నాయకులు ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని లక్ష్మీ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఇంటింటికి పింఛన్ అందించడంలో ఎటువంటి జాప్యం లేకుండా ఆదేశాలు ఇవ్వటం, పార్టీ క్యాడర్ అధికారులు సమన్వయంతో పని చేయటం పింఛన్ దారులకు నేరుగా అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల లోపు అధికార యంత్రాంగంతో పాటు పార్టీ క్యాడర్ ఇంటింటికి తిరిగి పెన్షన్లను లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ నగదు పెంచి లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కి దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ రెండో నెలలో మొదటి తారీకు ఉదయం 6 గంటలకు అవ్వలకు తాతలకు, వికలాంగులకు, వితంతువులకు ఇంటి వద్ద పెన్షన్ ఇచ్చే కార్యక్రమానికి ఏర్పాట్లు సిద్ధం చేసిన ముఖ్యమంత్రివర్యులు ప్రియతమ నాయకులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గొడవలకు పాల్పడితే రౌడీషీట్ ఓపెన్ చేస్తాం

దర్శి డీఎస్పీ అశోక్ వర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాలలో ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించేలా గొడవలకు పాల్పడితే రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని దర్శి డిఎస్పి టి అశోకవర్ధన్ రెడ్డి అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శంకరాపురం గ్రామానికి చెందిన రెండు టీడీపీ వర్గాల నాయకులకు బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అనంతరం గ్రామంలో టిడిపికి చెందిన రెండు వర్గాలు పరస్పర దాడులు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ దాడులు బాపట్ల జిల్లా అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినందున అద్దంకి పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు అయ్యాయన్నారు. అందులో భాగంగా కొందరు జైలుకు వెళ్లి వచ్చిన అనంతరం బెయిల్ పై వచ్చారు. ఈ సందర్భంగా ఇరువర్గాల వారిని ముండ్లమూరు పోలీస్ స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం వారితో మాట్లాడుతూ అందరూ సత్ ప్రవర్తనతోకలిగి ఉండాలని హెచ్చరించారు. కాదని దాడులకు పాల్పడితే రౌడీషీట్లు తెరవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దర్శి సీఐ ఎస్కె సమీముల్లా, ఎస్సై వి నాగమల్లేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయం

ఎంపీడీవో ఆర్ జనార్ధన్

వెంకటేశ్వరరావు దంపతులను అధికారులు తోటి

విశాలాంధ్ర-ముండ్లమూరు : వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయమని ఎంపీడీవో ఆర్ జనార్ధన్ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో బుధవారం కెల్లంపల్లి పంచాయతీ కార్యదర్శి(గ్రేడ్ వన్)గా పనిచేసిన వై వెంకటేశ్వరరావు పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సిబ్బంది పూల మాలలతో దుశాల్వాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నిబద్ధత కలిగిన మంచి వ్యక్తి వెంకటేశ్వరరావు అని కొనియాడారు. 42 సంవత్సరాలుగా వివిధ హోదాల్లో పనిచేసి ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. తోటి ఉద్యోగులు జ్ఞాపికలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో పిఆర్ డి శ్రీదేవి, సీనియర్ అసిస్టెంట్ సింగంశెట్టి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు రాధాకృష్ణ, శ్రీనివాసరావు, రాజరాజేశ్వరి, రమేష్ బాబు, అంజమ్మ, సమీర్, స్వర్ణలత, రాజశేఖర్ రెడ్డి, మౌలాలి, అరుణ పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ ఓఎస్డీగా ఆకుల వెంకటరమణ

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్‌కు ఓఎస్‌డిగా మార్కాపురం పట్టణానికి చెందిన ఆకుల వెంకటరమణ నియమితులయ్యారు. ఈయన గతంలో ఈస్ట్ గోదావరి జిల్లాలో చింతూరు ప్రాంతంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పనిచేసారు. ఆ సమయంలో అక్కడ గిరిజనుల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు ఎంతో కృషి చేశారు. అనంతరం కడప జిల్లా బద్వేల్ రెవెన్యూ డివిజన్‌కు ఆర్డీవో గా సమర్థవంతంగా పనిచేసి అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ ఆస్తులను కాపాడి ప్రజల ప్రశంసలు పొందారు. ఆకుల వెంకటరమణ ఉమ్మడి రాష్ట్రంలో నాడు జరిగిన గ్రూప్ 1 పోటి పరీక్షలలో ప్రథమ స్థానం సాధించి యువతి, యువకులకు మార్గదర్శకంగా నిలిచారు. అంతేగాక ఈయన వారి తల్లిదండ్రులైన ఆకుల శ్రీరాములు లక్ష్మీ నరసమ్మ మెమోరియల్ ట్రస్ట్ పేరు మీద మార్కాపురం పట్టణంలో గ్రంథాలయాన్ని సొంతంగా స్థాపించి తద్వారా పోటీ పరీక్షలకు హాజరయ్యే యువతీ, యువకులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందజేసి వారి అభిమానాన్ని పొందుతున్నారు. మంత్రి లోకేష్ ఓఎస్డీగా ఆకుల వెంకటరమణ నియమితులు కావడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అనుమానిత వ్యక్తులకు కౌన్సిలింగ్

దర్శి సీఐ షమీముల్లా

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పలు గ్రామాలలో అనుమానిత, దుష్ప్రవర్తన కలిగిన వ్యక్తులకు బుధవారం ముండ్లమూరు పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. దర్శి సీఐ ఎస్కె షమీముల్లా మాట్లాడుతూ అనుమానిత షీట్ కలిగిన వ్యక్తులు మంచి ప్రవర్తనతో కలిగి ఉండాలని, ఎలాంటి ప్రాపర్టీ నేరాలకు పాల్పడకుండా ఉండాలని చెప్పారు. నిత్యం ఆయా గ్రామాల్లో గ్రామ పోలీసులు వీరి ప్రవర్తనపై దృష్టి సారించాలన్నారు. కొద్దిపాటి నిర్లక్ష్యంతో మరలా నేరాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తప్పవన్నారు. అసాంఘిక కార్యక్రమాలతో పాటు, మాదక ద్రవ్యాలు, మద్యం వంటి అక్రమ విక్రయాల కు వెళ్ళవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి నాగమల్లేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదవాడికి రేషన్ సక్రమంగా అందాలన్నదే లక్ష్యం

-జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్

విశాలాంధ్ర-అద్దంకి: ప్రతి పేదవానికి రేషన్ సక్రమంగా అందించాలన్నదే పౌరసరఫరాల శాఖ లక్ష్యమని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఇబి, విలియమ్స్ అన్నారు. బుధవారం ఆయన అద్దంకి పౌర సరఫరాల గిడ్డంగి గోడౌన్‌ను ఆకస్మికంగా నిర్వహించారు. రేషన్ నిల్వలను, బియ్యం బస్తాలను సక్రమంగా తూకం వేసి రేషన్ దుకాణాలకు పంపిస్తు న్నారా లేదా అనే విషయాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గోడౌన్ నుంచి రేషన్ డీలర్లకు సరఫరా చేయు రేషన్‌ను పక్కదారి పట్టకుండా రాత్రుళ్ళు సమయంలో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ దుకాణాలను ప్రతి మూడు రోజులకు ఒక పర్యాయం సంబంధిత విఆర్వో తనిఖీ చేసి తహశీల్దార్‌కు నివేదిక ఇచ్చేలా సూచనలు చేసినట్లు తెలిపారు. రేషన్ దుకాణాలలో అవకతవకలు ఉంటే ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ద్వారా తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

కుక్కల బెడదను అరికట్టండి : కౌన్సిలర్ భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలో ఎక్కడ చూసినా కుక్కల బెడద ఎక్కువగా ఉందని, దీంతో ప్రజలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు భయ భ్రాంతులకు గురవుతున్నారని వెంటనే కుక్కల బెడదను అరికట్టాలని 11వ వార్డు టీడీపీ మున్సిపల్ కౌన్సిలర్ గోగినేని భాగ్యలక్ష్మి గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ శేషాద్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికే కుక్కల సంచారం అధికంగా ఉందని, విద్యా సంస్థలకు వెళ్లే పిల్లల వెంటపడి కుక్కలు కరుస్తున్నాయని వాటిని వెంటనే నియంత్రించే చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ శేషాద్రికి సంబంధిత అధికారులకు కౌన్సిలర్ విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆమె ఈ సందర్భంగా సమావేశంలో మాట్లాడుతూ తక్షణం కుక్కలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సమావేశంలో ప్రస్తావించారు.

చెంచులకు పక్కా గృహాలు నిర్మించండి

- గిరిజన చెంచు కుటుంబాలు ఆవేదన

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని ఇసుకపల్లి 18వ వార్డులో గత 10 సంవత్సరాలుగా నివసిస్తున్న చెంచుల కుటుంబాలకు ప్రభుత్వం పక్కా గృహాలు ఏర్పాటు చేయాలని ఆవేదన చెందుతున్నాయి. ప్లాస్టిక్ పట్టాలు, తీసివేసిన ఫ్లెక్సీలు వారి గుడిసెలపై కప్పుకొని పంట పొలాలను నాశనం చేసే ఎలుకలు, పందికొక్కులకు మందు పెట్టి రైతులు ఇస్తున్న కొద్దిపాటి డబ్బులతో జీవనం సాగిస్తున్నామని చెంచుల కుటుంబాలు బుధవారం మీడియాకు తెలిపారు. గత ప్రభుత్వాలతో మా కుటుంబాలకు న్యాయం జరిగిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుకపల్లి 18వ వార్డులోనే జగనన్న కాలనీ వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసి, ప్రక్కనే ఉన్న మా కుటుంబాలను వదిలివేసిందని అన్నారు. ఇటీవల ఎన్నికలు జరిగి కూటమి ప్రభుత్వం ఏర్పడటంతో ఇప్పుడైనా సీఎం చంద్రబాబు నాయుడు మా కుటుంబాలను ఆదుకుని పక్క గృహాలు నిర్మించి రాష్ట్ర ప్రభుత్వం తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రేపల్లె తహశీల్దార్‌గా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మండల ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా మోర్ల శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నగరం మండల కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారుగా పనిచేస్తున్న శ్రీనివాసరావు ఇన్చార్జి తహసీల్దార్‌గా రేపల్లె మండలానికి బుధవారం బదిలీపై వచ్చారు. గత ఆరు నెలలుగా తాసిల్దారుగా పనిచేస్తున్న చొప్ప రవీంద్రబాబు బుధవారం బదిలీ కావడంతో ఆ స్థానంలో శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు, ఘనంగా సత్కరించారు. అనంత రం రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి హేలా షారోన్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

రూ.1.56 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

- మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగ వెల్లడి

- ఎజెండాలోని 37 అంశాలు ఏకగ్రీవంగా కౌన్సిలర్లు ఆమోదం

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె పురపాలక సంఘ పరిధిలో వివిధ వార్డుల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూ. 1.56 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ తెలిపారు. బుధవారం రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్మన్ కట్ట మంగ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పట్నంలో వివిధ వార్డుల్లో ప్రధాన రహదారి మార్గాల్లో డ్రైనేజీలలో పూడికతీత పనులు, వాటర్ సప్లై, రోడ్లు, పార్కుల అభివృద్ధి, శానిటేషన్ మెరుగుదల, కొత్తగా శానిటేషన్ అభివృద్ధిపరిచేందుకు ట్రాక్టర్లు కొనుగోలు, అన్న క్యాంటీన్ పునః ప్రారంభానికి నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ వార్డుల లోని సచివాలయాల్లో నూతనంగా కంప్యూటర్లు కొనుగోలు, మరమ్మతుల కోసం రూ.14 లక్షల ఖర్చు చేయవలసి వచ్చింది అన్నారు. ఈ సందర్భంగా మూడో వార్డు వైసీపీ కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు, ఐదో వార్డ్ వైసీపీ కౌన్సిలర్ నీలా లక్ష్మణ బాబులు సమావేశంలో మాట్లాడుతూ గత ఆరు నెలలుగా తమ వార్డుల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగట్లేదని పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వార్డుల్లో డ్రైనేజీ, శానిటేషన్, ఖాళీ స్థలాల్లో దట్టంగా పెరిగిపోయిన పిచ్చి మొక్కలు, తొలగించాలని దీంతో విషసర్పాలు తిరుగుతూ ఉన్నాయని, ప్రజలు పలు ఫిర్యాదులు చేస్తున్నారని, కావున వెంటనే తమ తమ వార్డుల్లో సమస్యలను కమిషనర్ వెంటనే పరిష్కరించి చర్యలు చేపట్టాల చర్యలు చేపట్టాలని సమావేశంలో వైసీపీ కౌన్సిలర్లు ప్రస్తావించారు. 28 వార్డుల కుగాను 11 మంది కౌన్సిలర్లు మాత్రమే బుధవారం జరిగిన సమావేశానికి హాజరయ్యారు. మిగిలిన వార్డు కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశానికి హాజరవ్వడం జరిగింది. తొలుత ఇటీవల మృతి చెందిన మాజీ కౌన్సిలర్ చిక్కాల అన్నమ్మ మృతికి అదేవిధంగా కొద్ది రోజులుగా కేరళ రాష్ట్రంలో విరిగిపడిన కొండలు, వరద బీభత్సంలో 133 మంది దుర్మరణం చెందడం పట్ల మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలుపుతూ మృతుల కుటుంబాలకు ఆత్మ శాంతి కలగాలని కోరుతూ రెండు నిమిషాలు కౌన్సిల్ సభ్యులందరూ మౌనం పాటించారు. అనంతరం మున్సిపల్ ఏజెండాలో రూపొందించిన 37 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, కమిషనర్ శేషాద్రి, మున్సిపల్ డి.ఈ.ఈ శివరామ కృష్ణ, ఏ.ఈ రోహిణి, మున్సిపల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ వై.ప్రసాద్, రెవెన్యూ అధికారి ఇన్‌ఛార్జి మేనేజర్ రత్నాంజలి, పారిశుద్ధ్య శాఖ ఇన్‌ఛార్జి అధికారి సురేంద్ర, కుమార్ కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

అద్దంకి అభివృద్ధిపై ప్రత్యేక కార్యాచరణ

విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకి పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సత్యన్నారాయణ తెలిపారు. అద్దంకి పురపాలకసంఘ కౌన్సిల్ సమావేశం చైర్‌పర్సన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశపు హాలు నందు బుధవారం జరిగింది. సమావేశంలోఆయన మాట్లాడుతూ అద్దంకి పట్టణ అభివృద్ధికి సంబంధించి స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర విద్యుత్‌శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచనల మేరకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా సీసీరోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు సంబంధించి ఈ నెలాఖరుకు రాష్ట్ర ప్రభుత్వానికి సమచారం పంపనున్నట్లు తెలిపారు. పట్టణంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందున రెడ్‌క్రాస్ సొసైటి ద్వారా వీధి కుక్కలను వేరే ప్రాంతానికి తరలిస్తామన్నారు. సమావేశంలో అజెండాలో అద్దంకి పట్టణ అభివృద్ధి కోసం పొందుపరచిన 32 అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు చైర్‌పర్సన్ ఎల్, ఎస్తేరమ్మ తెలిపారు. సమావేశంలో పురపాలక సంఘం మేనేజర్ శ్రీదేవి, ఏఇ మరియదాసు, టౌన్ ప్లానింగ్ ఏఇ నారాయణరావు, ఆర్ఐ అర్జునరావు, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు వితరణ

విశాలాంధ్ర - అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో అలహరి వెంకట సుబ్బయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు రొటేరియన్ అలహరి ప్రసాద్ సౌజన్యంతో పట్టణంలోని ఇందిరానగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రానికి బుధవారం నాలుగు కుర్చీలను, 30 స్టీల్ పళ్ళెములను, 30 గ్లాసులను వితరణ చేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీ స్త్రీల ఉపయోగార్థం కుర్చీలు బహుకరించడం ప్రశంసనీయమని దాత హరిప్రసాదిని అభినందించారు. వక్తలు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలతో పాటు దాతలు ఇచ్చే సహకారాన్ని కూడా సద్వినియోగం చేసుకొని చిన్నారులను తమ సొంత పిల్లల వలె చూసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చుండూరి మురళి సుధాకర్ రావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, రోటరీ మాజీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ, సంధిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సాహితీవేత్త జ్యోతి చంద్రమౌళి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - అద్దంకి : ప్రముఖ పురావస్తు పరిశోధకులు, సాహితీవేత్త, రోటరీ క్లబ్ వొకేషనల్ చైర్మన్ విధ్వాన్ జ్యోతి చంద్రమౌళి 74వ పుట్టినరోజు వేడుకలను బుధవారం రోటరీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ పూర్వ అధ్యక్షులు వీరవల్లి రుద్రయ్య, చుండూరి మురళీ సుధాకం రావు, మలాది శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫీ చిన్ని మురళీ కృష్ణ, నర్రా శ్రీలక్ష్మి, చెన్నుపాటి రామాంజనేయులు, వారణాసి రఘురామ శర్మ, అన్నమనేని వెంకటరావు, షేక్ మస్తాన్, ఆర్టిస్ట్ బాలు తదితరులు పాల్గొని జన్మదిన కేక్ కట్ చేసి చంద్రమౌళికి శుభాకాంక్షలు తెలిపారు.

పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీలకు నోటిఫికేషన్

విశాలాంధ్ర- కారంపూడి: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పాఠశాల మేనేజ్‌మెంట్ నూతన కమిటీల కొరకు ఈనెల 1వ తేదిన ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని ఎంఈవో1,2 కాంతారువ, రవికుమార్‌లు తెలిపారు. బుధవారం మానవ విద్యావనరుల కేంద్రం నందు అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. గత కమిటీల పదవికాలం ముగిసినందున ఈ నెల 8వ తేదిన కమిటి సభ్యుల ఎన్నిక నిర్వహించేందుకు అన్ని పాఠశాలలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సభ్యుల ఎన్నిక అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్‌లను సభ్యులు ఎనన్నుకుంటారని తెలిపారు.

చేనేత పరిశ్రమను కాపాడాలి

విశాలాంధ్ర - చీరాల : భారత ప్రభుత్వం జాతీయ చేనేత దినోత్సవం ఆగస్టు 7వ తేదీను ప్రకటించి చేనేత జాతిని మోసం చేస్తున్నది.చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా చేనేతకు సంబంధంలేని ఆగస్టు 7ను చేనేత దినోత్సవంగా ప్రకటించడం వెనక దాగి ఉన్న అసలు విషయం అర్థం చేసుకోకపోతే చేనేత వర్గం మరింత దారుణమైన పరిస్థితులను సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది.చేనేత దినోత్సవాన్ని ప్రకటించడం ద్వారా మన అందరికీ గౌరవం ఇచ్చినట్లుగా భావిస్తున్నారు.కానీ ఆగస్టు 7,1905కు ఉన్న ప్రత్యేకతను గురించి విశ్లేషించుకోకపోతే చేనేతలు మోసపోయినట్లే జాతీయ నాయకులు దాదాబాయి నౌరోజి, రన్నడే, జీవీ జోషి మొదలగువారు విదేశీ వస్తువులను బహిష్కరించాలనే నినాదంతో స్వాతంత్ర్య ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారత ప్రజలను సమాయత్తం చేయడం వలన జాతీయ ఉద్యమాన్ని బలోపేతం చేశారు. ప్రధానంగా గ్రేట్ బ్రిటన్ నుండి ఈస్ట్ ఇండియా కంపెనీ వారు భారతదేశానికి దిగుమతులు చేస్తున్న టీ-కాఫీ పౌడర్, వంటనూనెలు, సిగరెట్స్, అగ్గిపెట్టెలు, వంట పాత్రలు, సబ్బులు, పెన్నులు, పెన్సిల్లు వంటి వస్తువులను బహిష్కరించి ఉద్యమించారు. స్పిన్నింగ్ మిల్లులలో తయారైన నూలు అంతా పెద్ద పెద్ద మిల్లులకు, పవర్ లూమ్స్ వారికి సరఫరా చేయబడి చేనేతలకు కావలసిన చిలపలనూలు అందక తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొని దేశ స్వాతంత్ర్యం కోసం వాస్తవంగా ఎక్కువగా నష్టపోయింది చేనేత వర్గమే. ఖాదీ, చేనేత పరిశ్రమ సంక్షోభాన్ని గమనించిన "మహాత్మా గాంధీ" చేనేత కార్మికులకు చిలపలనూలును తయారు చేసేందుకు చరఖాలను ఇచ్చి ప్రోత్సహించి భారతీయులందరు గ్రామీణ చేనేత పరిశ్రమను కాపాడాలని, ప్రతి ఇంటిలో చరఖాను ఏర్పాటు చేసుకొని నూలును తయారు చేయడమనేది ఉపవృత్తిగా స్వీకరించాలని పిలుపునిచ్చారు.బ్రిటీష్ వారి వస్త్ర ఉత్పత్తుల దిగుమతులకు పోటీగా భారతదేశంలో తయారై మార్కెట్ లో పోటీ ఇస్తున్న మిల్లు, పవర్ లూమ్స్ ఉత్పత్తులను గుర్తించిన బ్రిటిష్ ప్రభుత్వం చేతితో తయారు చేసిన (చరఖా నూలు) నూలును చేనేత మగ్గాలపై వస్త్రోత్పత్తికి మాత్రమే వినియోగించాలని నిబంధనలను ఇండియన్ మర్చంటైజ్ మార్బ్ యాక్ట్ 1889 విధించగా, దీనిని మార్చి 1934న గవర్నర్ జనరల్ ఆమోదించారు.విదేశీ వస్త్రాలను అమ్మకాలను బహిష్కరించి, స్వదేశీ వస్త్ర ఉత్పత్తిదారులైన చేనేతలను ప్రోత్సహించి చేనేత పరిశ్రమను కాపాడాలని తీర్మానించారు. అప్పటి నుండి మహాత్మా గాంధీ ఆధ్వర్యంలో జరిగిన తీర్మానం మేరకు భారతదేశమంతా విదేశీ వస్త్రాలను, వస్తువులను అమ్ముతున్న షాపుల ముందు హర్తాలు, పికెటింగ్ లు చేయడం జరిగింది. ఈ విధంగా విదేశీ వస్తువులకు, వస్త్రాలకు వ్యతిరేకంగా ఉద్యమం జరుగుచున్నప్పకీ చేనేతలకు పని చేయడానికి కావలసినంత నూలు సరఫరా కాలేదు. ఇందుకు చరఖాలపై తయారైన నూలును భారతదేశంలోని మిల్లులు, పవర్ లూమ్స్ వారు వినియోగించుచున్నందున చేనేతల నూలు కొరతకు కారణమని గ్రహించిన "మహాత్మ గాంధీ" అనువంశిక స్వదేశీ కుటీర పరిశ్రమ అయిన చేనేతను రక్షించుకోవాలి అంటే మాంచెస్టర్ దిగుమతులు అయిన విదేశీ వస్త్రాలతో పాటు స్వదేశీ మిల్లు వస్త్రాలను కూడా బహిష్కరించాలని తేది 31, జూలై 1921న ఉమర్ సోభానికి చెందిన ఎల్ఫెన్ స్టోన్ బిల్డింగ్ గేటు వద్ద మిల్లు వస్త్రాలను తగులబెట్టి, ఈ చర్య ద్వారా స్వదేశీ చేనేతను రక్షించుకోవాలనే సందేశాన్ని జాతికి అంకితం ఇచ్చారు. ఇదే విధంగా మిల్లు వస్త్రాలను రెండవ దఫా 9 అక్టోబర్ 1921న ఎల్ఫెన్ స్టోన్ బిల్డింగ్ గేటు వద్ద తగుల బెట్టడం జరిగింది.కావున, చేనేత కార్మికులు చేనేత వృత్తిని, చేనేతల ఉపాధిని రక్షించుకోవడానికి, తీవ్రమవుతున్న చేనేత పరిశ్రమ సంక్షోభాన్ని పరిష్కరించే ప్రభుత్వ విధానాల రూపకల్పన కొరకు జాతీయోద్యమంలో భాగంగా తేది 31 జూలై 1921న ఎల్ఫెన్ స్టోన్ బిల్డింగ్ గేటు వద్ద జరిగిన వస్త్ర దహనం కార్యక్రమం ద్వారా గాంధీజీ ఇచ్చిన స్ఫూర్తితో చేనేత పరిరక్షణ దినం పాటించి భవిష్యత్తు తరాల ఉపాధిని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

నిజాంపట్నం పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : గంజాయి ఇతర మాదకద్రవ్యాలను సమూలంగా అరికట్టడానికి సూచించిన ప్లాన్ ఆఫ్ యాక్షన్‌ను సమర్థవంతంగా అమలు పరచాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. నిజాంపట్నం పోలీస్ స్టేషన్ ను బుధవారం అయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి,స్టేషన్లో నిర్వహించే క్రైమ్ రికార్డ్‌లను పరిశీలించారు.స్టేషన్ పరిధిలో ఎక్కువగా జరిగిన నేరాల గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం నిజాంపట్నం హార్బర్‌ను సందర్శించి పరిశీలించారు.సముద్ర తీర ప్రాంతలో నిరంతర పర్యవేక్షణ నిర్వహించడానికి తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలను సమూలంగా కట్టడి చేయడానికి సూచించబడిన ప్లాన్ అఫ్ యాక్షన్‌ను సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు.నేరాలను నియంత్రించడానికి పగలు, రాత్రి సమయాలలో నిర్వహించే గస్తీ, పెట్రోలింగ్‌లను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.పాఠశాలలు,కళాశాలలో ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో పోలీస్ సిబ్బంది తరచూ పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు.తమ సమస్యలను విన్నవించుకోవడానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు.మహిళలు,చిన్నపిల్లల పట్ల ఎవరైనా అమర్యాదగా వ్యవహరించిన,కించపరిచే విధంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.మహిళా సంబంధిత కేసుల దర్యాప్తును వేగవంతంగా నిర్వహించాలని సూచించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చెడు నడత కలిగిన వారిపై,గతంలో వివిధ నేరాలకు పాల్పడిన వారిపై నిఘా ఉంచాలన్నారు.నిజాంపట్నం హార్బర్ వద్ద తగిన భద్రత చర్యలు చేపట్టాలన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పరివేక్షించుకుంటూ ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని కూడళ్లు, కళాశాలలు,పాఠశాలలు,దేవాలయాలు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నేరాలను ఛేదించడానికి,వాటిని నియంత్రించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు.పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు.సిబ్బంది యొక్క శాఖపరమైన సమస్యలను స్వయంగా తెలపవచ్చునన్నారు.వారి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.అయన వెంట రేపల్లె రూరల్ సీఐ ఎ.మల్లికార్జునరావు,నిజాంపట్నం ఎస్ఐ జీ.శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.

తల్లి మందలించటంతో యువకుడు ఆత్మహత్య

తిరుపతి పృథ్వి(ఫైల్)

విశాలాంధ్ర-కొల్లూరు : కూలి పనికి వెళ్లకుండా ఇంటి వద్దే ఉంటున్నాడని తల్లి మందలించడంతో మనస్తాపానికి గురై ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కొల్లూరు మండలంలోని అనంతవరంలో చోటుచేసుకంది. వివరాల ప్రకారం తిరుపతి పృథ్వి (23) చిన్న తనంలోనే తండ్రి మృతి చెందటంతో తన అమ్మమ్మ వద్ద ఉండేవాడు. ఏడాది క్రితం అనంతవరంలోని తల్లి సునీత వద్దకు వచ్చి పొలం పనులకు వెళుతూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్నాడు. గత కొన్ని రోజులుగా అతని తమ్ముడు కూలి పనులకు వెళుతున్నా అతను వెళ్లకుండా తిరుగుతుండటంతో తల్లి అతన్ని మందలించింది. దీంతో మంగళవారం పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా పరిస్థితి విషమించడంతో కొద్ది చేపటికే మృతి చెందాడు. తల్లి సునీత ఫిర్యాదు మేరకు కొల్లూరు ఏఎస్ఐ అర్జున్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నారాయణరావుకు సత్కారం

విశాలాంధ్ర- టంగుటూరు: టంగుటూరులోని శ్రీ పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.నారాయణరావు పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా బుధవారం శ్రీ పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పదవి విరమణ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు హాజరయ్యారు.అనంతరం ఆయన పదవి విరమణ పొందిన ప్రిన్సిపాల్ బి.నారాయణరావును శాలువా తో ఘనంగా సత్కరించారు. సరోజ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు నీట్,ఎంసెట్,ఇతర పోటీపరీక్షలకు సంబందించిన విలువైన మెటీరియల్‌ను వితరణ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదవి విరమణ పొందిన బి.నారాయణరావుకు శుభాకాంక్షలు తెలియజేసారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించారని, ముఖ్యంగా విద్యార్థులలో నైపుణ్యం వెలికితీయడంలో దిట్ట అని కొనియాడారు.తాముచేస్తున్నా వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసేవారు అరుదుగా ఉంటారని అలాంటి వారిలో నారాయణరావు ఒకరు అని ప్రశంసించారు.కళాశాల అభివృద్ధికి తాను ఎల్లవేళల కృషిచేస్తూ, విద్యలో పోటీపడుతూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించడంలో వెనుకాడబోమని అన్నారు.ఈ కార్యక్రమంలో సరోజ సేవాఫౌండేషన్ అధ్యక్షులు చిడిపోతు వెంకటేశ్వర్లు, టిడిపినాయకులు కసుకుర్తి శ్రీధర్, కళాశాల అధ్యాపకులు చక్రపాణి,నరహరి,దాసు,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదాత సుఖీభవా

-ఆరుసార్లు రక్తదానం చేసిన పోలీస్ కానిస్టేబుల్



విశాలాంధ్ర- టంగుటూరు: టంగుటూరు పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ బచ్చుల చంద్రశేఖర్ ఆరుసార్లు రక్తదానం చేసి ఎంతోమందిని ప్రాణాపాయం నుండి కాపాడారు.బుధవారం ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో ఒక మహిళకు అబార్షన్ అయ్యింది, ఆమేకు అరుదైన ఎబి నెగటీవ్ గ్రూప్ రక్తము అత్యవసరమవడంతో, మహిళ బంధువులు చరవాణి ద్వారా కానిస్టేబుల్ చంద్రను సంప్రదించడంతో, వెంటనే రక్తదానానికి ముందుకు వచ్చారు. పోలీస్ అంటే కాఠిన్యమే కాదు కరుణ అని చాటుకున్నారని అబార్షన్ అయిన మహిళ కుటుంబ సభ్యులు, బంధువులు హర్షం వ్యక్తంచేసారు. రక్తదానం చేయడంలో తాను మాత్రమే కాకుండా తన తమ్ముడు జరుగుమల్లి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న బచ్చుల చక్రవర్తి కూడా తరచుగా రక్తదానం చేస్తుంటాడు. అన్నదమ్ములు ఇద్దరూ సామాజిక బాద్యత కలిగి రక్తదానంలో ముందుండడం గొప్పవిషయం.

పాఠశాలలో శుభదిన్ భోజన్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని దేవాంగపురి గ్రామ పంచాయితీ పరిధిలోని శంకరయ్య మండల ప్రాథమిక పాఠ శాలలో శుభదిన్ భోజన్ కార్యక్రమం నిర్వ హించారు. నాసిక శివాజీ, బొడ్డు జయశ్రీల ఆర్థిక సహకారంతో నిర్వ హించారు. విద్యా ర్థులకు మిఠాయి, డ్రై ఫ్రూట్స్, అరటి పండ్లతో భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయిని సుభాషిణి, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులుపాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : లారీ, ద్విచక్ర వాహనం ఢీకొని ఒక వ్యక్తికి గాయాలను సంఘటన మండలంలోని గంటవానిపల్లి చెరువు వద్ద బుధవారం జరిగింది. అందిన సమాచారం మేరకు దోర్నాల మండలం, గంటవానిపల్లి చెరువు వద్ద బంధం బావి గిరిజనగూడానికి చెందిన కుడుముల రాజు కొండయ్య (26)అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై దోర్నాల వైపు వస్తుండగా, దోర్నాల వైపు నుంచి కర్నూలు వెళుతున్న లారీ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడైన కుడుముల రాజు కొండయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన కుడుముల రాజు కొండయ్యకు దోర్నాల వైద్యశాలలో చికిత్స అందించిన అనంతరం తల వెనుక భాగంలో తీవ్ర గాయాలు కాగా, కుడికాలు విరిగింది. మెరుగైన వైద్యం అందించేందుకు పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యులు మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించారు.

డీజీఆర్ ఫర్నిచర్స్ ప్రారంభం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని ఒంగోలు హైవేలోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా పట్టణానికి చెందిన టిడిపి నాయకులు వేములపాటి చంటి నూతనంగా ఏర్పాటు చేసిన డీజీఆర్ ఫర్నిచర్స్‌ను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్‌లో ఏర్పాటు చేసిన ఫర్నిచర్స్‌ను పరిశీలించి వ్యాపారం మంచి లాభాలతో ముందుకు సాగాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు పంపిణీ

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని కె అగ్రహారంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ యువనాయకులు మాగుంట రాఘవరెడ్డి ఏర్పాటు చేసిన మాగుంట చారిటబుల్ ట్రస్ట్ మరియు సింగర్ కంపెనీ ఆధ్వర్యంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న మహిళలకు బుధవారం కుట్టు మెషిన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రహారం సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్, ఎంపీటీసీ వంగపాటి రామాంజనేయులు, వైస్ సర్పంచ్ భాగ్యలక్ష్మి, డీలర్ రమణయ్య, మాజీ కోఆప్షన్ మెంబెర్ ఖాదర్ బాషా, ట్రైనర్ షేక్ దవల, టీడీపీ లీడర్ బాలకృష్ణారెడ్డి, అన్నెం లక్ష్మీరెడ్డి, పల్లపోతు రమేష్ కిషోర్ మోటుపల్లి మరియు పలువురు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

బాలల చట్టాలు సమర్థవంతంగా అమలు చేయాలి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బత్తుల పద్మావతి

విశాలాంధ్ర - బాపట్ల : బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా రూపొందించిన బాలల చట్టాలు సమర్థంగా అమలు చేయాలని ఏ.పి. బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బి.పద్మావతి తెలిపారు. బాలల హక్కుల సంరక్షణపై అనుబంధ శాఖల అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆమె సమావేశం నిర్వహించారు.బాల కార్మిక రహిత సమాజం నిర్మిద్దాం, బాలల హక్కులు పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ కార్యోన్ముకులు కావాలని బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు పద్మావతి అన్నారు.బాపట్లలోని కొంతమంది బాలలు,యువత గంజాయికి బానిసలు కావడం చాలా బాధాకరమన్నారు.మాదకద్రవ్యాల రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దడానికి అధికారులంతా సమన్వయంతో సహకరించాలన్నారు.బాలల జీవతం చాలా విలువైనదని, నేట బాలలే రేపటి పౌరులుగా ఎదగడానికి మంచి అవకాశాలు కల్పించాలన్నారు.మాదక ద్రవ్యాల నిరోధానికి కౌన్సిలింగ్ వంటి కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు.బాలల హక్కులకు భంగం కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. జువెనల్ జస్టిస్ చట్టంపై అవగాహన కల్పించాలన్నారు.మందుల షాపుల లో మత్తు మాత్రలు పిల్లలకు విక్రయించకుండా ఔషధ దుకాణాలు నియంత్రణ చర్యలు చేపట్టేలా చూడాలన్నారు.బాలలకు మంచి భవిష్యత్తు ఏర్పడేలా విద్యాబుద్ధులు నేర్పి మంచి మార్గంలో నడిపించాలన్నారు. పోక్సో చట్టం కింద నమోదైన కేసులలో బాధితులకు తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో, వసతి గృహాలలో ఫిర్యాదు బాక్సులు తప్పనిసరిగా వుండేలా చూడాలన్నారు.జిల్లాలో డి-ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.పాఠశాలలలో తల్లిదండ్రుల కమిటీల సమావేశం నిర్వహించాలన్నారు.పాఠశాలల సమీపంలో ఎలాంటి దుకాణాలు లేకుండా పాటించాలన్నారు.బాలల హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై వుందని జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు చెప్పారు.బాలల కోసం రూపొందించిన చట్టాలు పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో లోపాలను సవరించుకుంటూ అధికారులంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు.బాలల హక్కుల పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం అంతా చిత్తశుద్ధిపై పనిచేస్తే మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. బాలల కొరకు రూపొందించిన చట్టాలు పక్కాగా అమలయ్యేలా అధికారులంతా సమన్వయంతో సహకరించాలన్నారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పి.డి. కె.ఉమ,సి.డబ్ల్యు.సి. నీలిమ వంశీలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్. విజయమ్మ, ఇన్చార్జ్ డి.ఇ.ఓ. వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌దారులకు అండగా సీఎం చంద్రబాబు

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

విశాలాంధ్ర - బాపట్ల : తెదేపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దన్నగా నేడు ఇంటి వద్దకు పింఛన్లు అందించేందుకు శ్రీకారం చుట్టారని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.ప్రభుత్వ అధికారులు,పార్టీల నాయకులు ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ ఇంటింటికి పింఛన్ అందించడంలో ఎటువంటి జాప్యం లేకుండా ఆదేశాలు ఇవ్వటం పార్టీ క్యాడర్ అధికారులు సమన్వయంతో పనిచేయటం పింఛన్‌దారులకు నేరుగా అందించడం జరుగుతుందన్నారు. నియోజక వర్గంలో గురువారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల లోపు అధికార యంత్రాంగంతో పాటు వార్డులలో వార్డు ప్రెసి డెంట్లు, పంచా యతీలలో పంచాయతీ ప్రెసిడెంట్లు ఇంటింటికి తిరిగి పెన్షన్లను లబ్ధిదారులకు అందజేయాలన్నారు.

నియోజకవర్గంలో వార్డు ప్రెసిడెంట్లు,పంచాయతీ ప్రెసిడెంట్లు ఉదయం 6 గంటల నుండే పింఛన్లు పంపిణీ చేసి ఆ చిత్రాలను పార్టీ కార్యాలయకు,సోషల్ మీడియాలో పోస్టు చేయాలని పార్టీ నేతలకు ఆదేశాలు ఇచ్చారు.

ఔట్‌సోర్సింగ్ సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి

విశాలాంధ్ర-తెనాలి : ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రవాణా, క్రీడా, యువజన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మంగళగిరి పార్టీ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏపియస్ఆర్‌టిసి ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ కోశాధికారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఆర్టీసి కాంట్రాక్టు సుమారుగా 7300 మంది కార్మికులు కాంట్రాక్ట్ వ్యవస్థ థర్డ్ పార్టీ విధానంలో పనిచేస్తున్నారన్నారు. థర్డ్ పార్టీ విధానం వల్ల చాలా నష్టపోతున్నామని, థర్డ్ పార్టీ విధానాన్ని రద్దు చేసి నేరుగా సంస్థ నుండి జీతం వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్‌లో ఆర్టీసిని కలపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇన్సూరెన్స్ ఆర్టీసీ ద్వారా కట్టాలని కోరారు. పై సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ముత్యాలరావు, గజపతి, కుమార్‌నాయక్, గంగాంజనేయులు, మహివర్మ, అశోక్, 26 జిల్లాల అధ్యక్షులు, సెక్రటరీలు పాల్గొన్నారు.

హాస్య నట చక్రవర్తి ఆకుల వెంకయ్యకు ఘన నివాళి

విశాలాంధ్ర-తెనాలి : సుప్రసిద్ధ రంగస్థల కళాకారులు, హాస్యనట చక్రవర్తి ఆకుల వెంకయ్య 39వ వర్ధంతి కార్యక్రమం నందులపేటలో గల వెంకయ్య విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించిన స్మారక కమిటీ అభినందనీయులని గరికపాటి సుబ్బారావు అన్నారు. ఆయన మాట్లాడుతూ చింతామణి నాటకంలో శ్రీహరి పాత్రలో తనదైన పంచ్ డైలాగులతో హాస్యపు జల్లులు కురించారని, ఆరోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పదివేలకు పైగా ప్రదర్శలిచ్చి కళాభిమానుల నుండి ఎన్నో సన్మానాలు బిరుదులు పొందారని చెప్పారు.

నాటి ప్రభుత్వం వెంకయ్యకు అకాడమీ అవార్డును ప్రకటించిందని చెప్పారు. కొన్ని సినిమాల్లో కూడా నటించి అభిమానుల మనసుల్లో నేటికి సుస్థిర స్థానాన్ని పొందారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి గుంటూరు జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ వెంకయ్య కళాకారుడే కాకుండా మంచి హార్మోనియం విద్వాంసులని, ఎంతోమంది కళాకారులకు నటనలో శిక్షణనిచ్చి వారి పురోభివృద్ధికి కృషి చేశారన్నారు. రాష్ట్ర రాష్ట్రేతరంగా ఎన్నో నాటకాల్లో నటించి అవార్డులు రివార్డులు పొందారని చెప్పారు. కార్యక్రమంలో వెంకయ్య కుమార్తె చీళ్ళ వరలక్ష్మి, మనుమడు చీళ్ళ నాగేశ్వరరావు, లక్కరాజు లక్ష్మణరావు, లక్ష్మీతులసి, జ్యోతి, శివకుమారి, వినుకొండ శ్రీరామమూర్తి, సింగారావు, దంతాల కిరణ్‌కుమార్‌లు తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభంలో కళాకారులు ర్యాలీగా విగ్రహం దగ్గరకు చేరుకొని ఆయన విగ్రహానికి పూజలు చేసి పూలదండలతో నివాళులర్పించారు.

వాడివేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-తెనాలి : మున్సిపల్ అధికారుల అనుమతి తీసుకోకుండా వేసుకున్న అనధికార అంతస్తులు, సాగునీరు సరఫరా చేయకుండా పన్ను చెల్లించాలని నోటీసులు ఇవ్వడంపై చర్చించాలని తెదేపా కౌన్సిలర్స్ పట్టుబట్టారు. దీనిపై వైకాపా సభ్యులు వారిపై ఎదురు దాడికి దిగారు. ఈ సందర్భంగా వారి మధ్య వాగ్వివాదం జరిగి సభలో గందరగోళం నెలకొంది. బుధవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వాడివేడిగా సాగింది. సమావేశంలో 36అంశాలను సభ్యులు ఆమోదం తెలిపారని ఒక అంశం వాయిదా పడిందని ఛైర్‌పర్సన్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న, వైస్ ఛైర్మన్, మాలేపాటి హరి ప్రసాద్, నాగమణి, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో కూటమి శ్రేణులు పాల్గొనాలి

- మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర - రేపల్లె : నేడు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో గ్రామాల్లో,వార్డుల్లో కూటమి పార్టీ శ్రేణులు వార్డు,గ్రామ పార్టీ నేతలు,బూత్ కన్వీనర్లు పాల్గొని విజయవంతం చేయాలని రేపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే,రాష్ట్ర రెవెన్యూ స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.ఉదయం 6 గంటల నుండి ఇంటింటికి వెళ్లి ప్రతి లబ్ధిదారునికి రూ.4000లు దివ్యాంగులకు రూ.6000 లు సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, బూత్ కన్వీనర్లు,వార్డు,గ్రామ అధ్యక్షులు పాల్గొనవలసిందిగా మంత్రి కోరారు.

యద్దనపూడి తహసీల్దారుగా రవికుమార్

విశాలాంధ్ర - యద్దనపూడి : యద్దనపూడి మండల తహసీల్దారుగా కే.రవికుమార్ బాధితులు స్వీకరించారు.సార్వత్రిక ఎన్నికల అనంతరం ఇతర జిల్లాల నుంచి వచ్చిన తహసీల్దార్లు ఆయా జిల్లాలకు బదిలీపై వెళ్లడంతో, తాజాగా జరిగిన బదిలీలలో,జిల్లా కలెక్టర్ మండలాలకు తహసిల్దార్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.రవికుమార్ నెల్లూరు జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు.రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహసీల్దార్ మస్తాన్‌రావు,డిప్యూటీ తహసిల్దార్ విష్ణు,వీఆర్వో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను సందర్శించిన బీఎస్పీ జిల్లా నాయకులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మండలంలోని నరసాయపాలెం గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు,పార్టీ నాయకులతో కలసి సందర్శించారు.త్రాగునీటి సౌకర్యాలు,ఆహారం సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులను సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.ప్రధానంగా తాగునీటి సమస్య,రోజువారి వాడుకలో నీరు హాస్టల్‌కి ప్రత్యేక పైప్ లైన్,స్టోరేజ్ ట్యాంక్ తదితర సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని బహుజన సమాజ్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుదే రాజారావు,దళిత నాయకులు తురుమెళ్ళ అమ్మే శ్వరరావు, సలగల చంటిబాబు,ఎపూరి జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మోడల్ స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ



విశాలాంధ్ర - చీరాల : చీరాల ఏపీ మోడల్ స్కూల్‌ను స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ మెంబర్ బత్తుల పద్మావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థుల హక్కుల గురించి,సమాజంలో పిల్లలపైన జరిగే దాడుల నుండి ఎలా రక్షించుకోవాలో పిల్లలకు వివరించారు. విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయేమో తెలుసుకుని,పాఠశాలలో ఫిర్యాదు బాక్స్‌ను సక్రమంగా నిర్వహించి సమస్యలకు పరిష్కారం చూపాలని, రిజిస్టర్‌లో నమోదు చేయాలనీ సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేసి సలహాలు ఇచ్చారు. ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వర రావు,ఎస్ సిపిసిఆర్ డిస్ట్రిక్ట్ మెంబర్లులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

అంగన్‌వాడీ బాపట్ల జిల్లా కన్వీనర్ వాణిశ్రీ

విశాలాంధ్ర - బాపట్ల : అంగన్వాడీ కార్మికుల సమస్యలు పరిష్కరించి కొత్త వేతనాలు ఇవ్వాలని అంగన్వాడి బాపట్ల జిల్లా కన్వీనర్ యస్ వాణిశ్రీ అన్నారు. బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలంలోని సంతమాగులూరు సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సీఐటీయూ నుంచి ఏఐటీయూసీలోకి రావడం అభినంద నీయమనీ ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. సంతమాగులూరు మండలంలోనిబసంతమాగులూరు సెక్టార్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐగీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయన హాజరై మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిగా ఏర్పడిని ఏఐటీయూసీ ఈనాటికి 104 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతుందని పలు కార్మిక చట్టాలను కార్మికవర్గం పోరాటాలు చేసి,త్యాగాలు చేసి హక్కులు సాధించుకొని కార్మిక రంగానికి అనేక సేవలు అందించిందని తెలిపారు. నేడు బిజెపి అధికారంలోకి వచ్చిన 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చికార్మిక వర్గానికి ఇబ్బందులకు గురి చేస్తూ ఉందని అసంఘటిత కార్మికులు,స్కీమ్ వర్కర్లు అనేక మంది చాలీచాలని జీతాలతో ,పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయలేని ప్రభుత్వాలతో పోరాటాలు చేస్తూ, సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలపై కార్మికులు మండిపడుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో అంగన్‌వాడీ కార్మికులు సంఘటితంగా ఐక్యంగా ఉండి 42 రోజులు పోరాటం చేసినప్పుడు ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ నాయకులు అంగన్‌వాడీ కార్మికుల టెంట్ల వద్దకు వచ్చి మేము అధికారంలోకి వస్తే కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం,నూతన వేతనాలు అందిస్తాం ,మీరు చేసేటటువంటి న్యాయమైన పోరాటాలకి పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని చెప్పేసి ఈనాడు అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు ,పవన్ కళ్యాణ్ ,లోకేష్ , మంత్రులుగా ఉన్న చాలా మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నేడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయాలను,అంగన్వాడీ టీచర్లను బలవంతంగా వారి స్కూళ్ళను మూసేపించి వారి చేత బలవంతంగా రిజైన్ లెటర్ రాసి తీసుకొని వారి పార్టీ కార్యకర్తలను అంగన్‌వాడీ ఉపాధ్యాయులుగా ,ఆయాలుగా నియమించుకోవడం జరుగుతుందని ఇది చాలా దుర్మార్గం అన్నారు. రాజకీయ వేధింపులు ఆపి అంగన్వాడీ టీచర్లకు ,ఆయాలకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బాపట్ల జిల్లా అంగన్‌వాడీ కార్మికులు హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ ఎస్.వాణిశ్రీ మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు పని భారం పెరిగిందని యాప్‌లు పలు రకాలుగా ఉంచి,వారి విధులను వారు నిర్వర్తించుకునే పని లేకుండా ఫోటోలు ,యాప్‌లతో మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీ బదుల్లో విద్యార్థులను ఐదు సంవత్సరాలు లోపు పిల్లలందరికీ అంగన్‌వాడీ పాఠశాలలోనే చదివించాలనే నిబంధన ప్రభుత్వం అమల్లోకి తీసుకొస్తే మధ్యతరగతి, అట్టడుగు వర్గాల పిల్లలకు సరైన న్యాయం జరిగినట్టు అవుతుందన్నారు. కొన్ని జిల్లాలలో ఎన్నో సంవత్సరాల నుండి పని చేస్తున్న టీచర్లను, ఆయాలను టీడీపీ నాయకులు బలవంతంగా ఇళ్లకు పంపేయటం,స్కూల్‌లకు తాళాలు వేయటం టీడీపీ మంచి పద్ధతి కాదన్నారు. నూతన ప్రభుత్వం అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తిస్తామని ఎన్నికల వాగ్దానంలో చెప్పిన మాటను నిలబెట్టుకో వాలని, కొత్త జీతాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి ముస్తఫా, మండల ఏఐటీయూసీ నాయకులు భాష, నాగేశ్వరరావు, అంగన్వాడి నాయకులు కోటేశ్వరమ్మ, ఎస్తేరు రాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో సంతమాగులూరు సెక్టార్ కన్వీనర్‌గా నిర్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పోలీస్‌శాఖకు సేవలు అందించడం అభినందనీయం

ఎస్పీ తుషార్ డూడీ

విశాలాంధ్ర - బాపట్ల : పోలీస్ శాఖకు విశేష సేవలు అందించడం అభినందనీయమని,పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి,వారి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.సుమారు 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి పదవి విరమణ పొందిన ఏఎస్ఐ కే.శ్రీనివాసరావుని బుధవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ దుశ్శాలువాతో సత్కరించి, పూలమాలతో ఘనంగా సన్మానించారు.గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణానికి చెందిన కె.శ్రీనివాస రావు 1990లో సివిల్ కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రస్తుత బాపట్ల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో నిబద్ధతతో,అంకితభావంతో విధులు నిర్వహించారన్నారు.కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐగా పదోన్నతులు పొందరన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో సివిల్ కానిస్టేబుల్‌గా ప్రవేశించి సుమారు 34 సంవత్సరాల పాటు వివిధ పోలీస్ స్టేషన్‌లలో అంకితభావంతో విధులు నిర్వహించి ఏఎస్ఐగా పదవీ విరమణ పొందడం అభినందనీయ మన్నారు. ఏఎస్ఐ కుటుంబ పరిస్థితులు,వారి సంతానం గురించిన వివరాలు అడిగి తెలుసుకు న్నారు.పదవీ విరమణ తర్వాత శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని సూచించారు. ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఆహ్లాదకరంగా గడపాలని కాంక్షించారు.పదవీ విరమణ పొందినప్పటికీ జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటుందని, ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా వచ్చి తెలపవచ్చునని ఎస్పీ భరోసా ఇచ్చారు. వెల్ఫేయిర్ ఆర్.ఐ.డి.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

శ్రీ పోలేరమ్మ ఆలయంలో ఎమ్మెల్యే మాలకొండయ్య ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని కొత్తపాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానాన్ని ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.బోయినవారిపాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవార్ల కొలువుల కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకు ఘన స్వాగతం పలికారు.అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలలో తెలుగు దేశం,భారతీయ జనతా పార్టీ,జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఓపెన్‌స్కూల్ సీట్ల భర్తీకి నోటిఫికేషన్

విశాలాంధ్ర- కారంపూడి: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠము ద్వారా 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి, ఇంటర్మీడియెట్ తరగతులలో సీట్ల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జడ్పి పాఠశాల ప్రదానోపాధ్యాయులు జి అనంతశివ తెలిపారు. దరఖా స్తులకు చివరితేది ఈ నెల 27 వరకు ఉందన్నారు. వివరాలకు జడ్పి పాఠశాల హెచ్ ఎం అనంతశివ 9492689472, గోవింద్‌నాయక్ 9492081986 సంప్రదించాలని తెలిపారు.